క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మంఅర్బన్: ఖమ్మం నగరంలోని 2వ డివిజన్ పరిధిలో గల పాండురంగాపురంలోని పురాతన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ నూతన కమిటీని ఆదివారం జరిగిన సమావేశంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అధ్యక్షుడిగా బ్రహ్మశ్రీ చీమకుర్తి బ్రహ్మాచారి, ప్రధాన కార్య దర్శి నర్సింగోజు క్రిష్ణమాచారి, కోశాధికారిగా ఉల్లి కిరణ్‌కుమారిచారి, సహాయ కార్యదర్శు లుగా అన్నవరపు రమేశ్‌చారి, సతీశ్‌చారి, ఉపా ధ్యక్షులుగా దిగ్విజయంచారి, కొల్లోజు హన్మం తాచారి, గౌరవ సలహాదారులుగా కొండయ్య చారి, రవీంద్రచారి, గౌరవ అధ్యక్షులుగా భిక్ష మయ్య, అన్నవరపు పుల్లాచారి ఎన్నికయ్యారు.

విజయవంతం చేయండి

నేలకొండపల్లి: రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో పాదయాత్ర ముగింపు సంఘీభావం సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటితో రాహుల్ పాదయాత్ర ముగిస్తున్నందున్న నేలకొండపల్లిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యాన విజయోత్సవ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నిక ల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, అయ్యప్ప పాల్గొన్నారు.

లింగాలను సందర్శించిన ఎన్‌ఎల్‌ఎం బృందం



ఎస్టీ కాలనీలో బుట్టల తయారీని పరిశీలిస్తున్న ఎన్‌ఎల్‌ఎం బృందం

కామేపల్లి (కారేపల్లి): కామేపల్లి మండల పరిధిలోని లింగాల గ్రామంలో నేషనల్ లెవల్ మానిటరింగ్(ఎన్ఎల్ఎం) బృందం ఆదివారం సందర్శించింది. గ్రామంలోని ఐదుగురు ఆస రా పెన్షన్‌దారులతో మాట్లాడి, వారి అభిప్రా యాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉపాధిహామీ పనులు పూర్తయిన మూడు పని ప్రదేశాలను తనిఖీ చేసి వివరాలు సేకరించారు. అనంతరం ఎస్టీ కాలనీలో ఎరు కుల కుటుంబాలను సందర్శించి, వారి వృత్తి అయిన బుట్టల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

వైఎస్సార్‌టీపీలో చేరిక

ఖమ్మంరూరల్: మండలంలోని ఆరేకోడులో వివిధ పార్టీల నుంచి సుమారు 10 కుటుం బాలు వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి సమక్షం లో ఆదివారం రాత్రి వైఎస్సార్‌టీపీలో చేరాయి. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని తెలిపారు. రాబోయే కాలంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తిని యాలాద్రి, మార్కం ఎల్లయ్యగౌడ్, వెం కటేశ్, సిలివేరు వెంకన్న, రమేష్, రవి తదితరు లు ఉన్నారు.

దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌ల పంపిణీ

ఖమ్మం మామిళ్లగూడెం: దివ్యాంగులకు ఆర్టీసీ రాయితీ బస్‌పాస్‌ల సౌకర్యం కల్పించినట్లు ఖమ్మం డిపో సీఐ రామయ్య తెలిపారు. ఆదివారం గొల్లగూడెంకు చెందిన దివ్యాంగు లకు ఆర్టీసీ రాయితీ బస్‌పాస్‌లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ సంస్థ 'ప్రజల వద్దకు ఆర్టీసీ'కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. సంస్థ కల్పించిన సౌక ర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే ఏడు మార్కులు

ఖమ్మం సహకారనగర్: టీఎస్‌పీఎస్సీ నిర్వహిం చిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల్లో దొర్లిన తప్పు లకు ఏడు మార్కులు కలపడానికి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన చేసిన పోరాటాలే కార ణమని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు మార్కులు కలపటం వల్ల సుమారు 60 వేల మంది అభ్యర్థులకు లాభం చేకూరిన ట్లయిందని పేర్కొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పఠాన్
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	పఠాన్
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	హంట్

- ఖమ్మంవ్యవసాయం

కంపు కొడుతోంది..!

శానిటేషన్ పైపులకు లీకులు
- అలంకారప్రాయంగా వైఎస్సార్ కాలనీ
- 4వ బ్లాక్‌లో లీకవుతున్న నీరు
- లీకు నీటితో వెదజల్లుతున్న దుర్వాసన
- ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నివాసం కోసం చాలా ఏళ్లుగా బాధలు పడి, అద్దె ఇంట్లో అద్దెలు చెల్లించలేక అవస్థలు పడిన పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం అందించడంతో సంబర పడ్డారు. కానీ, ఆ ఆనందం ఎంతో కాలం నిలవక నేడు ఆ భవ నాల్లో ఉండాలంటేనే నరకంగా భావిస్తు న్నారు. అరకొర సౌకర్యాలతో నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులను ఇళ్లు ఇచ్చామా.. లేదా.. అన్నట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయా లను మరిచిన అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. ఈ సమస్య ఎక్కడో కాదండి నగరంలోని వైఎస్సా ర్‌నగర్ కాలనీలోనిది.



శానిటేషన్ పైపుకు ఏర్పడిన లీకు



లీకులతో చెమ్మ దిగిన గోడలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ నగర్‌లో గత మూడేళ్ల క్రితం డబుల్ బెడ్‌రూ సము దాయం నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నిర్మాణ సమయంలో నాణ్యతలేని శానిటే షన్ పైపులైన్, నీటి నల్లా పైపులు వేయడంతో నేడు నిత్యం మురుగు కంపుతో నరకయాతన పడాల్సి వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. 4వ బ్లాక్‌లో శానిటేషన్ పైపులకు జాయింట్ల వద్ద లీకు లు ఏర్పడ్డాయి. దీంతో నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి మురుగుగా మారి కంపు కొడుతోంది. నీటి లీకులతో కాలనీలో నివాసం ఉండాలంటే నర కయాతన పడుతున్నారు. కిటికీ తీయాలంటే భయానక పరిస్థితి కనపడుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. అంతేకాక 3వ బ్లాక్‌లో తాగు నీటి సరఫరా ట్యాంక్ నుంచి ఇచ్చిన నల్లాల పైపులు లీకై గోడలన్నీ చెమ్మగిల్లుతున్నాయని. ఒకరి లీకులు మరొకరి నివాసాలకు సమస్యగా మారి నిత్యం ఘర్ష ణలు జరుతున్నాయి. లీకులకు మరమ్మతులు చేయ కపోవడంతో కొందరు నివాసాలను ఖాళీ చేసి వెళ్లా ల్సిన పరిస్థితి దాపురించింది.

వేధిస్తున్న మరమ్మతుల సమస్య..

కాలనీలో లీకుల కారణంగా కంపు కొడుతున్నా.. అటు అధికారులు కానీ ఇటు మున్సిపల్ సిబ్బంది కానీ దృష్టి సారించడం లేదు. లీకుల సమస్యలపై దృష్టి పెట్టి కార్పొరేషన్ నిధులు కేటాయించి మర మ్మతులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని బాధితులు వేడుకుంటున్నారు. ఈ విషయంపై కార్పొరేటర్ లకావత్ సైదులు మాట్లాడుతూ.. కాల నీలో ఈ సమస్య నిత్య సమస్యగా మారిందని, నిర్మాణ సమయంలోనే నాణ్యత లేకుండా హడా విడిగా ఏర్పాటు చేయడంతో ఈ సమస్య ఏర్పడిం దని చెప్పారు. అద్దె ఇంట్లో అద్దెలు కట్టలేకనే ప్రభు త్వం ఇచ్చిన ఇంట్లో ఉంటున్న వారికి ఈ సమస్య నిత్యం వేధిస్తోంది.

శానిటేషన్ సక్రమంగా లేవు..



శానిటేషన్ సక్రమంగా లేకపోవ డంతో కనీసం బాత్ రూం వాడ కమే బంద్ చేశాం. బాత్‌రూం నీరు పోయే మార్గం లేక కింద పోర్షన్ వారికి మురుగు నీటి చెమ్మదిగి కంపు కొడుతోందని నిత్యం ఘర్షణ పడాల్సి వస్తోంది. గత్యంతరం లేక తాము మరో బాత్‌రూం ఏర్పాటు చేసుకొని వినియోగించుకోవాల్సి వస్తోంది.

– ఎం.శ్రీలక్ష్మి, 4వ బ్లాక్ నివాసి

మరమ్మతు చేయాలి..



డబుల్ బెడ్‌రూం సముదాయం లో ఒక బ్లాక్‌లోని ఒక వైపు మొత్తం మురుగు నీరు పోయేం దుకు పైపులైన్ సక్రమంగా లేక పోవడంతో వాడుకున్న నీరంతా ఎక్కడికక్కడే జామ్ అయి కంపు కొడుతోంది. గోడలన్నీ ఆ మురుగు నీటితో పాకుడు పట్టి ఇబ్బందిగా ఉంది. అధికారులు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

– ఎస్‌కె. సైదాబీ, నివాసి

దారుణంగా ఉంది..



డబుల్ బెడ్‌రూం సముదాయం లో సరైన శానిటేషన్ పైపులు వేయకపోవడంతో నీరు నిలిచి పోయి కంపు కొడుతూ పరిస్థితి దారుణంగా ఉంది. నిత్యం ఘర్ష నలు జరుగుతున్నాయి. ముఖ్యం గా 4వ బ్లాక్‌లోని కొన్ని కుటుంబాలు చాలా ఇబ్బం ది పడుతున్నారు. ఈ విషయంపై అధికారుల దృ ష్టికి తీసుకెళ్లినా.. సమస్య సమస్యగానే ఉంది.

– లకావత్ సైదులు, 8వ డివిజన్ కార్పొరేటర్

శ్మశానవాటిక స్థలం ఆక్రమణ



ఆక్రమణను అడ్డుకున్న కార్పొరేటర్, టేకులపల్లి వాసులు

ఖమ్మంఅర్బన్: తప్పుడు పత్రాలతో శ్మశానవాటి కను ఆక్రమించే ప్రయత్నాన్ని గ్రామస్తులంతా అడ్డు కున్నారు. సంబంధం లేని వ్యక్తి దశాబ్దాలుగా శ్మశా నవాటికగా ఉన్న స్థలాన్ని ఆక్రమించేందుకు చేస్తున్న ప్రయత్నాలను నిలువరించారు. ఆదివారం ఆక్రమణ విషయమై నగరంలోని 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, టేకులపల్లి పెద్దలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టేకు లపల్లికి ఆనుకొని ఉన్న ఎన్నెస్పీ కాల్వ వద్ద సర్వే నంబర్ 93లో కొంత భూమిని ప్రభుత్వం స్వాధీన పర్చుకుంది. అయితే మిగులు భూమిగా ఉన్న స్థలాన్ని దశాబ్దాలుగా శ్మశానవాటికకు కేటాయించ గా.. టేకులపల్లితో పాటు చైతన్యనగర్, రోటరీనగ ర్, శ్రీనగర్‌కాలనీ, లక్ష్మీనగర్ ప్రాంతాల ప్రజలు వినియోగించుకుంటున్నారు. కాగా, రెండు రోజుల క్రితం శ్మశాన వాటికలోని కొంత స్థలాన్ని వీరస్వా మి, ప్రవీణ్‌లు ఆక్రమించేందుకు భూమి చదును పనులు చేపట్టారు. విషయం తెలిసిన స్థానికులు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. విచారణ చేపట్టి ఆక్రమణదారులపై కేసు నమోదు చేశారు. కార్పొరేటర్‌తో పాటు గ్రామపెద్దలు పొదిల పెద్ద పాపారావు, తంగెళ్ల సింహాద్రి, చిలకల వెంకటనర్సయ్య, దొంగల తిరుపతిరావు, వాకదాని రమణ, పొదిల భిక్షం, దురిశెట్టి వెంకన్న, చిలకల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ధనుంజయ్ బార నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు శాఖమూరి వెంకటనారాయణ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ట్రస్ట్ చైర్మన్ శాఖమూరి రమేశ్ పేర్కొన్నారు. మండలంలోని గువ్వలగూడెంలో ట్రస్ట్ ఆధ్వర్యాన ఆదివారం లోటస్ సూపర్ స్పెషా లిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. 300 మందిని పరీక్షించి దాదాపు రూ.3 లక్షల విలువైన మందులను ఉచితంగా అందిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగూరి వెంక టేశ్వర్లు, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు, గ్రామ పెద్దలు ఈశ్వరప్రగడ రంగారావు, వంగూరి ఉపేం దర్, పాలడుగు రామయ్య, షేక్ ఇబ్రహీం, వైద్యు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువుకొమ్ముతండాలో..



పరీక్షలు చేస్తున్న వైద్యులు

రఘునాథపాలెం: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పం పిణీ చేయడం అభినందనీయమని చెరువుకొమ్ము తండా సర్పంచ్ బానోత్ మంగమ్మ దేవేందర్ పేర్కొ న్నారు. ఆదివారం మండలంలోని చెరువుకొమ్ము తండా పంచాయతీలో సంకల్ప సీస్టార్ ఆస్పత్రి ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. ఈ క్యాంపులో డాక్టర్లు కొంగర రాకేశ్, కేన్సర్ చికిత్స వైద్య నిపు ణుడు అల్లూరి వంశీ, చర్మ వైద్య నిపుణుడు ప్రమీల వైద్య సేవలు అందించారు. ఇన్సూరెన్స్ మేనేజర్ సాయి, చిరంజీవి, మురళి, ఉప సర్పంచ్ శంకర్ గ్రామస్తులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు చార్జీల వసూళ్లు దుర్మార్గం



మాట్లాడుతున్న పుల్లయ్య

నేలకొండపల్లి: ఏసీడీ బిల్లులు తగ్గించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సీవై.పుల్లయ్య హెచ్చరిం చారు. కూసుమంచి,ముదిగొండ,నేలకొండపల్లి మండలాల సంయుక్త సమావేశం ఆదివారం మం డల కేంద్రంలో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేదలపై ఏసీడీ చార్జీల పేరుతో అదనంగా వసూలు చేయటం దుర్మార్గం అన్నారు. బడాబాబుల బకాయిలును వదిలేసి, ఆ భారాన్ని పేదల నుంచి వసూలు చేసేందుకు కుట్ర పన్నుతుం దని ఆరోపించారు. రైతులకు కరెంట్ కోతలు లేకుం డా నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏసీడీ చార్జీలు నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 31న విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పగిడికత్తుల రామదాసు, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, చిర్రా బిక్షం, దామళ్ల రామదాసు, రాయబారపు యోహాన్, కూరపాటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి సతీష్, నరసింహారావు పాల్గొన్నారు.

నిఖిల్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు కూసుగుంట్ల ప్రభాకర్‌రెడ్డి, హరిప్రియ

తిరుమలాయపాలెం: ఎమ్మెల్సీ తాతా మధుసూ దన్ సోదరుడు విశ్వేశ్వరరావు కుమారుడు నిఖిల్ ఇటీవల మృతిచెందడంతో ఆదివారం పిండిప్రోలులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. సత్తు పల్లి, ఇల్లెందు, వైరా, మునుగోడు ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, హరిప్రియ, రాము లునాయక్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, అరిక పూడి గాంధీ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు కూరాకుల నాగభూషణం, శేషగిరిరావు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం రాష్ట్ర నాయకులు గాదె దివాకర్, పోతినేని సుదర్శన్ రావు, కాంగ్రెస్ నాయకుడు మద్ది శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ మంగీలాల్, నాయకులు బెల్లం వేణు, ఇంటూరి శేఖర్, ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

'రాయల' పరామర్శ

కూసుమంచి: మండలంలోని పెరికసింగారం గ్రామానికి చెందిన మల్లేపల్లి వెంకటేశ్, గైగోళ్లప ల్లికి చెందిన జిల్లా అనూష అనారోగ్యంతో మృ తిచెందగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు, పీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆదివారం వారి కుటుంబాలను పరామర్శించారు. మృతు లకు నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంల్లో పార్టీ మం డల అధ్యక్షుడు మట్టె గురవయ్య, నాయకులు ఎండీ హఫీజుద్దీన్, మంకెన వాసు, వనం మధుసూదన్, ఎర్రబోయిన వీరభద్రం తదిత రులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు..

కామేపల్లి(కారేపల్లి): అధైర్య పడొద్దు.. అండగా ఉంటానని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రి యనాయక్ అన్నారు. ఆదివారం కామేపల్లి మండల పరిధిలోని అడవిమద్దులపల్లిలో ప్రధానోపాధ్యాయులు భూక్యా రమేశ్ మాతృ మూర్తి ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన పడిగ వీరస్వామి కుటుంబాన్ని పరామర్శించ డంతో పాటు మియాపురం వెంకటేశ్వర్లు, వేద పాలచారి మాతృమూర్తికి నివాళులర్పించారు. అనంతరం ముచ్చర్ల గ్రామంలో సిరివరపు విలాస్‌రావు సతీమణి ఇటీవల మృతి చెంద టంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులసం జయమ్మ, గ్రామ శాఖ నాయకులు మన్యం వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ నాగయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గుంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయమందిస్తున్న స్నేహితులు

కూసుమంచి: అనారోగ్యంతో మృతి చెందిన స్నేహి తుడి కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మండలంలోని పెరికసింగారం గ్రామా నికి చెందిన మల్లేపల్లి వెంకటేశ్ ఇటీవల అనారో గ్యంతో మృతిచెందగా.. తోటి స్నేహితులు తమ వంతు సాయంగా రూ.20వేల నగదును వెంకటేశ్ కుమారులకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహి తులు వాకా మహేశ్‌రెడ్డి, ఉమా మహేశ్వరరావు, శ్రావణ్, గోపి, నాగశ్రీను, వీరబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలూ ముఖ్యమే




చదరంగం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఖమ్మం రూరల్: విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం, మేథాశక్తిని వెలికితీసేందుకు క్రీడలూ ముఖ్యమే నని.. ఈనేపథ్యంలోనే హార్వెస్ట్ విద్యాసంస్థల ఆధ్వ ర్యాన పాఠశాల విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాం డెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ హైస్కూల్ చదరంగం పోటీలను వారు ప్రారం భించిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి రోజు పాఠశాలల్లో అనుభవం కల్గిన ఉపాధ్యాయులచే కరాటే, యోగా, డ్రాయింగ్, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర బడ్జెట్‌లో ఉపా ధికి, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, వైద్యం, ఉపాధికి అధిక నిధులు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సంఘం ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి పెంచాలని, కేంద్ర బడ్జెట్‌లో రూ.2.63 లక్షల కోట్లు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంకు బడ్జెట్‌లో 30% కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.20 వేల కోట్లు కేటాయిం చాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాస్, పి.సంగయ్య, కేవీరెడ్డి, వడ్లమూడి నాగేశ్వరరావు, వత్సవాయి జానకి రాములు, బంధం రాజ్యం, గద్దల రత్తమ్మ, తన్నీరు కృష్ణార్జునరావు, టి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డైరీల ఆవిష్కరణ



డైరీలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రభుత్వ రెడ్డి ఉద్యోగులు-2023 నూతన సంవత్సర డైరీని ఆదివారం ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ, ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్ర టరీ కేవీ రామనర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం హైదరాబాద్ గాం ధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్ చేతుల మీదుగా గ్రేట్ వెబ్‌సైట్, యూట్యూబ్ చానల్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగామ్ అకౌంట్లను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సత్యానారాయణరెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అజిత్‌కుమార్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బలరాంరెడ్డి, వెంకటరామిరెడ్డి, అనితరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు అభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న గుండాల కృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నూరుకాపు అభివృ ద్ధికి కృషి చేయాలని మాజీ మార్కెటింగ్ చైర్మన్ గుం డాల కృష్ణ కోరారు. ఎంబీ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కుల ఐక్యతకు పాటు పడాలని కోరారు. జిల్లా అధ్య క్షుడు పెద్దబోయిన నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు బాల శ్రీనివాస్, మేకల భిక్షమయ్య, ఆకుల గాంధీ, కర్నాటి సోమయ్య, అచ్చుత్, కె.వెంకటేశ్వర్లు, మురళి, చంద్రశేఖర్, యుగంధర్, రాంప్రసాద్, ఆవుల శ్రీనివాస్ అన్నం శ్రీనివాస్, గాలి శ్రీనివాస్, సమీర్‌రెడ్డి, రాజుపటేల్, వెంకటేశ్వర్లు పటేల్ తదిత రులు పాల్గొన్నారు.

'గాంధారి వాన' పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

ఖమ్మంగాంధీచౌక్: ప్రముఖ కవి అనిల్ డ్యానీ కలం నుంచి జాలు వారిన 'గాంధీరి వాన'పుస్తకాన్ని ఆదివారం రాత్రి ఖమ్మం నగరంలోని టెండర్ రూట్స్ పాఠశాలలో సాహితీవేత్తలు ఆవిష్కరిం చారు. ప్రముఖ కవి, జాషువా సాహిత్య వేదిక అధ్య క్షుడు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి కందుకూరి అంజయ్య సమీక్షించగా.. శ్రీరామ్ పుప్పాల పరిచయం చేశారు. కవులు అనిల్ డ్యానీ కవిత్వంలో ఉన్న పటు త్వాన్ని విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త గుండెపాక నర్సయ్య, ప్రముఖ కవులు రవిమారుత్, అన్నవరం దేవేందర్, తోట సుభాషిణి, యలగందల దేవయ్య, అట్లూరి వెంకటరమణ, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ కవులు ప్రసేన, కన్నెగంటి వెంకటయ్య, కోంద్రు బ్రహ్మం, దేవేంద్ర, నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత జీవితాన్ని చదవడమే అసలైన విద్య



అవగాహన కల్పిస్తున్న అట్లూరి వెంకటరమణ

ఖమ్మంమయూరిసెంటర్: ఎవరికి వారు తమలోని లోపాలను గుర్తించి బలాబలాలు బేరీజు వేసుకుం టూ వ్యక్తిగత జీవితాన్ని చదవడమే అసలైన విద్య అని ప్రముఖ కవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపు ణుడు అట్లూరి వెంకటరమణ పేర్కొన్నారు. ఖమ్మం లోని ఎన్నెస్పీలో గల గిరిజన కళాశాల మహిళా వసతి గృహం ప్రాంగణంలో విద్యార్థినులకు ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస తరగతిలో ఆయన మాట్లాడారు. దేశ స్వేచ్ఛకు తమ సర్వస్వం ఒడ్డిన ఎంతో మంది నారీమణుల స్ఫూర్తి మన శ్వాసగా చేసుకుని ఎదగటానికి ప్రయత్నం చేయాలని అన్నారు. ఒకే జీవితం.. ఒకే లక్ష్యం అనే నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. అదేవిధంగా తెలం గాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ వసతి గృహాల్లోని సౌకర్యా లను ఉపయోగించుకొని గురువుల మార్గదర్శక త్వంలో ముందుకు వెళ్లాలని చెప్పారు. వసతి గృహ సంక్షేమ అధికారిని సీహెచ్.నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గిరిజన కళాశాల బాలికల వసతి గృహ నాల్గవ తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం అందించాలి



దుస్తులు, కిట్లు అందిస్తున్న కృష్ణమోహన్

ఖమ్మంఅర్బన్: గ్రామీణ క్రీడలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి ప్రోత్సాహకం కల్పించినప్పుడే.. నైపుణ్యం గల క్రీడాకారులు వెలుగులోకి వస్తారని వైఎస్సార్‌టీపీ ఖమ్మం అసెం బ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుంపాల కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 8వ డివిజన్ బాలపేటలో డివిజన్ యూత్ సభ్యులు 50 మందికి క్రీడా దుస్తులు, వాలీబాల్ కిట్ అందించి మాట్లా డారు. శారీరక, మానసిక ఒత్తిడి నుంచి క్రీడలు విముక్తినిస్తాయని తెలిపారు. యువతకు వైఎస్సార్ టీపీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బూత్ కన్వీనర్ మర్రి శ్రీనివాస్, యూత్ సమన్వయ కర్త ఫయాజ్ పాషా, నగర కార్యదర్శి గణపారపు సురేష్, 8వ డివిజన్ అధ్యక్షులు గుగులోత్ మహేష్, ధారావత్ రాము, ధారావత్ సురేష్, భూక్యా రమణ, ధారావత్ ఉద య్, అజ్మీరా గాంధీ, భూక్యా, రాము తదితరులు పాల్గొన్నారు.